RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## రాజ్యసభలో విపక్షం వాకౌట్




## పెట్టుబడుల

ప్రోత్సాహకానికి రాయితీల్లో తప్పలేదు

టిసిఎస్‌కు భూ కేటాయింపులపై హైకోర్టు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :312 | గురువారం 31 జూలై 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# జంటగా తొలి విజయం


జీఎస్ఎల్వీ ఎఫ్-16 ప్రయోగం సక్సెస్

నిర్దేశిత కక్ష్యలోకి నైసార్ ఉపగ్రహం

ఫలించిన పదేళ్ల నాసా-ఇస్రో కృషి

నింగిలోకి దూసుకెళు న్న జీఎస్ఎల్వీ వాహకనౌక

**శ్రీహరికోట ,మనసాక్షి:**అమెరికా అంతరిక్ష సంస్థ నాసాతో కలిసి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన తొలి అంతరిక్ష ప్రయోగం విజయవంతమైంది. ఇస్రో, నాసా సింథటిక్ ఎపర్చర్ రాడార్ (నైసార్) ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టామని, ఇది తిరుగులేని విజయమని ఇస్రో బుధవారం ప్రకటించింది. 27:30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి సాయంత్రం 5:40కి నైసార్‌ను తీసుకుని జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. 19 నిమిషాల తర్వాత ప్రణాళిక ప్రకారం 745 కి.మీ. ఎత్తులో ఉన్న సన్ సింక్రనస్ పోలార్ ఆర్బిట్ (ఎస్ఎస్‌పీఓ)లో నైసార్‌ను విడిచిపెట్టింది. తద్వారా 10 ఏళ్ల ఇస్రో, నాసా కృషి ఫలించినట్లయింది. "జీఎస్ఎల్వీ ఎఫ్-16 ప్రయోగం విజయవంతమైంది. నైసార్ నిర్దేశిత కక్ష్యలోకి చేరింది" అని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ప్రకటించారు.



కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు సౌర విద్యుత్ వినియోగించేలా చూడాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సౌరఫలకాలు ఏర్పాటు చేయాలి. జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించాలి. సీఎం రేవంత్

**హైదరాబాద్:,మనసాక్షి:** రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు.

ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి,సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# భారత్‌పై 25% సుంకాలు



**వాషింగ్టన్:,మనసాక్షి:** రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశ్చర్యకరమైన రీతిలో భారత్‌పై భారీ సుంకాల భారం మోపారు. భారత్ తమకు మిత్ర దేశమంటూనే అక్కడి నుంచి వచ్చే అన్ని రకాల వస్తువులపై 25 శాతం పన్నులు విధించారు. దీనికి అదనంగా జరిమానాలూ(పెనాల్టీలు) ఉంటాయని బుధవారం ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. అయితే, ప్రస్తుతం అమలులో ఉన్న 10 శాతం సుంకాలకు ఇది అదనమా? దీనితో కలిపే 25శాతమా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. అలాగే, జరిమానాలు ఏ మేరకు ఉంటాయన్నదీ తెలియాల్సి ఉంది. ట్రంప్ ప్రకటించిన

సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు భారత ప్రభుత్వం తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రైతులు, వ్యాపారవేత్తలతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారుపై ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్



**ఖమ్మం:,మనసాక్షి:** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు.



## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

నేడు తీర్పు వెలువరించే అవకాశం



## బెట్టింగ్ యాప్‌ల కేసు

ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

# నిండుకుండలా నాగార్జునసాగర్

**నాగార్జునసాగర్:,మనసాక్షి:**నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు కాగా. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.

**26 గేట్లు ఎత్తి నీటి విడుదల**





రష్యా సునామీతో ప్రపంచ దేశాల

## అప్రమత్తం

జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం

ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు

సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు

చైనాలోనూ వాతావరణ బీభత్సం..భారీగా వర్షాలు

## రాజ్యసభలో విపక్షం వాకౌట్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై జరుగుతున్న చర్చల్లో హోంమంత్రి సమాధానం ఇవ్వడాన్ని విపక్షాలు తప్పు పట్టాయి. అయితే ప్రధానమంత్రి పార్లమెంటుకు హాజరై కూడా రాజ్యసభకు ముఖం చాటేశారంటూ విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ప్రధాని సభకు హాజరై మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. నిరసనగా తిరిగి అమిత్‌షా ప్రసంగం కొనసాగించడానికి ముందు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో పలువురు విపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## పెట్టుబడుల ప్రోత్సాహకానికి రాయితీల్లో తప్పులేదు

అమరావతి:పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వండలో తప్పులేదని, దానిలో తప్పేంటని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని సూచించింది. విశాఖలో టీసీఎస్‌కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. రాష్ట్రాభివృద్ధి ప్రారంభ దశలో ఉందని, ఈ సమయంలో పెట్టుబడుల ఆకర్శకు తసీఉకునే చర్యలను అడ్డుకోలేమని తెలిపింది. టీసీఎస్‌ను ఆకర్షించేందుకు నామమాత్రపు ధరతో ప్రభుత్వం భూమిని కేటాయించి ఉండొచ్చు. ఎంత రేటుతో కేటాయిస్తున్నారనేది కాదు.. ఆ సంస్థ రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని తెలిపింది. టీ-సీఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతోంది. ఐటీ- వృద్ధితో హైదరాబాద్, బెంగళూరు ఎలా ఉన్నాయో చూస్తున్నాం కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. లీజు పద్ధతిలోనే టీసీఎస్‌కు 21.16 ఎకరాలను భూమిని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. భూమిని విక్రయిస్తున్నామన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. భూ కేటాయింపులు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని.. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

**నేడు తీర్పు వెలువరించే అవకాశం**

న్యూఢిల్లీ: తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేరసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

**ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్**


హైదరాబాద్: బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

## గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

**హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు**

హైదరాబాద్: గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది.

# వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ- పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ-, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ-, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు- చేసేందుకు ప్రణాళికలతో వెళు_న్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు-బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-÷ూఃఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు- చేయబోతున్న డ్రోన్ సిటీ-, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న -టె-మాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు- వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ-జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు



అమరావతి: అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు. బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టు-కోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్ కుటు-ంబంతో పాటు- ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళు మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు-కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్లు వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు. అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు- అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు- 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు-. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు- వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉంచుతారా.

మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు- పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు.

మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉన్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.

## ఎపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

**సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత**

**12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పె-÷-టటె-లను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు- సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు- తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య

రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు- అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం



మాస్కో: రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

**తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న**

న్యూఢిల్లీ: నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు.

అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం.

భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

# విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..

## ఉచితంగా స్పోర్ట్స్ సూట్, షూస్



తెలంగాణ: ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి నడుం బిగించింది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులకు ఉచితంగా స్పోర్ట్స్ షూస్, సూట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అంతేకాదు, ఐటీఐ కళాశాలలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేస్తోంది. మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేయనుంది. ఈ సంస్కరణలు విద్యారంగంలో ఎలాంటి మార్పులు తీసుకొస్తాయో చూడాలి.

తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేసింది. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అలానే విద్యార్థుల కోసం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తోంది. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తుంది. ఈ పాఠశాలలో అన్ని హంగులు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ విద్యార్థులందరికీ ఉచితంగా స్పోర్ట్స్ షూస్ , సూట్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థినిలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేజీవీబీల్లో చదివే విద్యార్థినిలకు స్పోర్ట్స్ సూట్, షూస్ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్ష మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. పాఠశాల విద్యా అధికారులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించారు. సమగ్ర శిక్ష పీఏబీలోనూ కేంద్రం దీనికి అనుమతి ఇచ్చింది. దీనికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇవ్వనున్నది. సర్కార్ నిర్ణయం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగాఐటీఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసి.. అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నారు. అలానే రూ. 200 కోట్లు ఖర్చుతో.. సుమారు 20-25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు చేపట్టింది. అలానే రాజన్న ఆలయంలో వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు నిర్వహించారు. ఇక రానున్న భవిష్యత్తులో వేములవాడ ప్రాంతంలో మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. హాస్టల్ విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. అలానే ప్రీప్రైమరీ తరగతులను ఏర్పాటు చేసింది. ఇక ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారికి ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్, షూస్, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ కృషి వల్ల ఈ సంవత్సరం గవర్నమెంట్ స్కూళ్లో జాయిన్ అయిన విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరతారని అధికారులు చెబుతున్నారు.

# బేసిక్ ధరను నిర్ణయించేందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలి.

సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్.

**నారాయణపేట టౌన్, జూలై 30 మనసాక్షి :-**



నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించేందుకు బేసిక్ ధర నిర్ణయించాలని అందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్, భునిర్వసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా బుధవారం భూనిర్వాసితుల దీక్ష శిభిరంకు ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు.

రైతు తన భూమిని ప్రాజెక్టుకు సంతోషంగా ఇచ్చే విధంగా ప్రభుత్వం పరిహారం అందించాలని అన్నారు .

ప్రాజెక్టు వ్యయం 4500 కోట్ల రూపాయలు అని అంచనా వేసిన ప్రభుత్వం భూనిర్వాసితుల మాత్రం అరకొర పరిహారం అందించెందుకు మనసు ఒప్పడం లేదా? అని అన్నారు.

ప్రాజెక్టు నిర్మాణంలో కొంత ఆలస్యమైతే కాంట్రాక్టర్లకు ప్రాజెక్టు వ్యయం పెంచే ప్రభుత్వాలు భూ నిర్వాసితులకు కాన్సెంటు అవార్డు పేరుతో అతి తక్కువ పరిహారం 14 లక్షల రూపాయాలు ఇచ్చీ రైతు కోర్టుకు వెళ్లకుండా కాళ్ళకు బంధాలు వేస్తున్నారని విమర్శించారు.తరాలుగా సాగు చేసుకుంటున్న తమ భూమిని ప్రాజెక్టుకు అప్పజెప్తున్న రైతు భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని

డిమాండ్ చేశారు. 16వ రోజు రిలే నిరాహార దీక్షలలో కాచ్వార్ , ఎర్నాగన్ పల్లి గ్రామాల నిర్వాసితులు కలాల్ రాజు, నగేష్ గౌడ్,బస్వరాజ్ గౌడ్,రఘురెడ్డి, తిమ్మారెడ్డి, రాఘవేందర్ రెడ్డి ఉన్నారు.

# ఇష్టం పడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



- ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజ్ ఠాగూర్

**గోదావరిఖని టౌన్,జూలై 30,మన సాక్షి:**

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రామగుండం ఎమ్మెల్యే ముక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు ఎన్ టి పి సి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు క్యూఆర్ కోడ్ పుస్తకాల ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల పఠనానికి మరింత ఉపయుక్తంగా ఉండేలా చేశామన్నారు.ప్రతి పాఠ్యాంశానికి అనుగుణంగా కోడ్ స్కాన్ చేస్తే సంబంధిత ఆడియో, వీడియో శిక్షణా పాఠాలు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, గోదావరిఖని ఏసిపి రమేష్ కుమార్, రామగుండం ఎంఈఓ జింక మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోకవరం గ్రామ శాఖ అధ్యక్షులుగా వినోద్ కుమార్

**కల్లూరు జులై30(మన సాక్షి)**



కల్లూరు మండలం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నికని మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి రామారావు, కాసియా, నల్లగట్ల జములయ్య, విజయనిర్మల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ధర్మసోత్ వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా లకావత్ కృష్ణ, కార్యదర్శిగా గుగులోతు నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా గుగులోతు సీతారాం, కోశాధికారిగా మారుతి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా 20 మందిని ఎన్నుకోశాఖ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట

రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి సీటు ఇచ్చిన వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 300 మందికి అన్నదానం



**ఆమనగల్లు ప్రతినిధి,జులై 30 మన సాక్షి:**

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇమీడియట్ పాస్ట్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు ఆమనగల్లు బస్టాండ్ ఆవరణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి నిర్వహించరు. ఈ అన్న దాన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ వైద్యులు జి మహేంద్ర కుమార్ రెడ్డి హాజరైయ్యారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య,జోన్ చైర్మన్ జూలూరు లింగయ్య,క్లబ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,గుమ్మడి నరసింహ,కే రామ్ రెడ్డి,జుట్టు లక్ష్మయ్య,ఎండీ జహంగీర్,చిగురి వెంకటేష్,జల్కం రమేష్,రాజు,జంగయ్య,లు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో జెయస్ఆర్ ట్రస్ట్




**కల్లూరు,జూలై 30, మన సాక్షి:**

మున్సిపాలిటీపరిధి యన్.యస్.పీ లో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం 20 వేల రూపాయల విలువగల మినరల్ వాటర్ కూలర్ ను వితరణ చేసి స్కూల్ కి అందించిన జె.యస్.ఆర్ ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాస్ రావు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం లోని కార్మికులకు సిబ్బందికి,అంబేద్కర్ నగర్ లోని వృద్ధులకు పేదలకు విలువైన దుస్తులు పంపిణీ చేశారు.కప్పల బంధం గ్రామంలో 70 మంది మహిళలకు దుస్తులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జె.యస్.ఆర్ ట్రస్ట్ అధినేత పలు రకాలుగా అందిస్తున్న సేవలు గాను మున్సిపాలిటీ కార్మికులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల రంగారావు, మాజీ ఎంపీటీసీ పోట్రు శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ కేటుగాడికి షాకిచ్చిన మహిళ..

హైదరాబాద్: ఓ మహిళ తన తెలివితేటలతో సైబర్ మోసాన్ని అడ్డుకుంది. ట్రూకాలర్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని కనిపించిన నంబర్ నుంచి ఆమెకు కాల్ రాగా సమయస్ఫూర్తితో వ్యవహరించి మోసాన్ని అడ్డుకుంది. తన భర్త పేరు తప్పుగా చెప్పటంతో ఇది మోసమని గ్రహించి వెంటనే కాల్ పెట్టేసింది. ఈ ఘటన సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నకిలీ ఫోన్ కాల్స్, లింకులు, వాట్సాప్, టెలిగ్రామ్ ఫైల్స్, ఎస్సెమ్మెస్‌లతో అమాయకులను బురిడీ కొట్టించి వారి ఆర్థిక లావాదేవీలను కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, అలాంటి ఓ మోసగాడికి హైదరాబాద్‌లో ఓ మహిళ తన తెలివితేటలతో గట్టి షాకిచ్చింది. ట్రూకాలర్ యాప్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని చూపించినప్పటికీ.. ఆమె అప్రమత్తతతో మోసం బారిన పడకుండా బయటపడింది. ఒక్క ప్రశ్నతో సైబర్ కేటుగాడి ఆశల్ని తలకిందులు చేసింది. ఈ మేరకు జరిగిన ఘటనను ఓ వ్యక్తి ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మా సహోద్యోగి ఒకరికి మంగళవారం ఒక ఫోన్ కాల్ వచ్చింది. ట్రూకాలర్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని కనిపించడంతో ఆమె పెద్దగా



అనుమానించలేదు. అవతలి వ్యక్తి (సైబర్ కేటుగాడు) 'మేడం, ఇప్పుడే మీ హస్బెండ్‌తో మాట్లాడాం. మీకు లోన్ ప్రాసెస్ చేయమని చెప్పారు.. మీరు వివరాలు ఇస్తే మొదలుపెడతాము' అని ఫోన్‌లో చెప్పాడు. మోసగాడి మాటలు విన్న ఆమెకు వెంటనే అనుమానం వచ్చింది. తన భర్త గురించి ఎలాంటి సమాచారం లేకుండానే లోన్ గురించి ఫోన్ చేయటంపై వెంటనే అప్రమత్తమైంది. వెంటనే 'చాలా సంతోషం అండీ.. మా ఆయనతో మాట్లాడారు కదా.. ఆయన పేరు చెప్పండి' అని అడిగింది. ఈ ఊహించని ప్రశ్నతో మోసగాడు ఒక్కసారిగా ఖంగుతున్నాడు. ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి.. ఆమె లాస్ట్ నేమ్‌ను చెప్పాడు. అయితే అది ఆమె తండ్రి పేరు.. ఆయన చాలా కాలం క్రితమే మరణించాడు. సైబర్ కేటుగాడు సమాధానంతో ఆమెకో క్లారిటీ వచ్చింది. అది ఫేక్ కాల్ అని భావించి వెంటనే ఫోన్ పెట్టేసింది. ఇలా సైబర్ కేటుగాడి ఎత్తులను ఆ మహిళ ఒక్క ప్రశ్నతో తలకిందులు చేసింది. ఈ ఘటన సైబర్ మోసగాళ్లు ఎంత తెలివిగా వ్యవహరిస్తున్నారో, మన వ్యక్తిగత వివరాలను ఎలా సేకరిస్తున్నారో తెలియజేస్తుంది. ట్రూకాలర్ వంటి యాప్‌లు నంబర్‌ను గుర్తించినప్పటికీ.. కాల్ చేసేవారి ఉద్దేశాన్ని గుర్తించలేవు. ఈ ఘటనలో ఆ మహిళ చూపిన అప్రమత్తత, తెలివితేటలు అందరికీ ఆదర్శప్రాయం. ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే.. ఎవరికీ మీ వ్యక్తిగత లేదా ఆర్థిక వివరాలను ఫోన్ ద్వారా లేదా అపరిచిత లింకుల ద్వారా తెలవపద్దు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత బ్యాంకు లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ లేదా కస్టమర్ కేర్‌ను నేరుగా సంప్రదించి నిర్ధారించుకోవడం ఉత్తమం.



# కీలక నిర్ణయం తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే..

తెలంగాణ: దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో భాగంగా.. హైదరాబాద్ నుంచి వెళ్లే ప్రయాణికులు రైళ్లు వెళ్లే తేదీలను గమనించి ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు. నాన్ ఇంటర్ లింకింగ్ పనుల్లో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 9వ తేదీన చర్లపల్లి నుంచి దర్భంగా వెళ్లే రైలు, ఆగస్టు 21, 28న హైదరాబాద్ నుంచి రాక్సౌల్‌కు వెళ్లే రైళ్లను రద్దు చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ప్రయాణించే వారు రద్దు చేసిన రైళ్ల తేదీలను గమనించి.. తమ ప్రయాణ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయం ఆగ్నేయ రైల్వే చక్రధర్‌పూర్ డివిజన్ ఝార్సుగూడ గూడ్స్ యార్డ్ పునర్నిర్మాణంలో భాగంగా తీసుకున్నారు.

**రద్దు అయిన కీలక రైళ్లు..**


ప్రయాణికులు గమనించాల్సిన ముఖ్యమైన రైళ్ల రద్దు వివరాలు ఇక్కడ ఉన్నాయి.. దర్భంగ-చర్లపల్లి (17008) రైలు: ఆగస్టు 29, సెప్టెంబర్ 12 తేదీల్లో రద్దు. చర్లపల్లి-దర్భంగ (17007) రైలు: సెప్టెంబర్ 9న రద్దు. హైదరాబాద్-రాక్సౌల్ (17005) రైలు: ఆగస్టు 21, 28 తేదీల్లో రద్దు. రాక్సౌల్-హైదరాబాద్ (17006) రైలు: ఆగస్టు 24, 31 తేదీల్లో రద్దు.

మరికొన్ని రైళ్లను కూడా రైల్వే అధికారులు వెల్లడించారు.. వాటిలో.. వాస్కోడ గామా-జసిది (17321): ఆగస్టు 22న రద్దు. జసిది-వాస్కోడ గామా (17322): ఆగస్టు 25న రద్దు. చర్లపల్లి-రాక్సౌల్ (07051): ఆగస్టు 30న రద్దు. రాక్సౌల్-చర్లపల్లి (07052): సెప్టెంబర్ 2న రద్దు. చర్లపల్లి-రాక్సౌల్ (07005): సెప్టెంబర్ 1న రద్దు. రాక్సౌల్-చర్లపల్లి (07006): సెప్టెంబర్ 4న రద్దు. హెచ్.ఎస్. నాందేడ్-సంత్రగచి (12767): సెప్టెంబర్ 8న రద్దు. సంత్రగచి-హెచ్.ఎస్. నాందేడ్ (12768): సెప్టెంబర్ 10న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

**అమృత్ భారత్ స్టేషన్ పథకం..**

ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనుల కారణంగా.. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే లేదా అక్కడికి చేరుకునే పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కొన్ని రైళ్లను తాత్కాలికంగా చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ వంటి ఇతర స్టేషన్లకు దారి మళ్లించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను ఖరారు చేసుకునే ముందు, రైల్వే వెబ్‌సైట్‌లు, యాప్‌లు లేదా రైల్వే విచారణ కేంద్రాలను సంప్రదించి.. తాజా సమాచారాన్ని తెలుసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

# 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే..



తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం అయ్యింది. రాష్ట్ర ఎన్నికల అధికారులు స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేయడమే మిగిలింది. తెలంగాణ హైకోర్టు కూడా సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణకు సమయం దగ్గర పడుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేసిన బిల్లు ఆమోదం పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం వెల్లడవ్వలేదు. ఈ అంశం ఓ కొలిక్కి వస్తే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇదిలా ఉంటే ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని ఓ మండలంలో ఉన్న 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్టే అని చెబుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా .. పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ఇందుకు గాను 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవవర్మ ఆమోదం తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఆ 18 గ్రామ పంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించనున్నారు. అలానే 18 ఈ గ్రామాల ఓటర్లను మున్సిపాలిటీలో కలపనున్నారు. దీంతో ఈ 18 గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే అని చెబుతున్నారు. తెలంగాణ కేబినెట్ రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసింది. జిన్నారం, ఇంద్రేశంలను మున్సిపాలిటీలుగా ప్రకటించింది. ఈక్రమంలో వీటి పరిధిలోని అనగా పటాన్ చెరువులో 8, జిన్నారంలో 10 గ్రామాలను కొత్త మున్సిపాలిటీలో విలీనం చేసింది ప్రభుత్వం. ఈ నిర్ణయం వల్ల ఎంపీటీసీ స్థానాలతో పాటుగా ఒక ఎంపీపీ స్థానం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు.

**ఉపాధి హామీ పథకానికి దూరం**

ఈ 18 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఆ గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరం కానున్నారు. ఈ గ్రామాలు మున్సిపాలిటీల్లో కలవడం వల్ల ఇక నుంచి ఈ గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తించదు. గ్రామస్తులు ఈ అంశంపై స్పందిస్తూ.. ప్రభుత్వమే తమకు ఏదో ఒక ఉపాధి కల్పించేలా చూడాలని వేడుకుంటున్నారు.

# విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## డ్రైవర్స్ తప్పు చేసినా స్కూల్ యాజమాన్యందే బాధ్యత

## పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

**గోదావరిఖని జూలై 30 మన సాక్షి:**



పాఠశాలలు కళాశాలల బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్, కళాశాల యజమానులు,బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు ను ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో అడ్డగుంట పల్లి లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ కరుణాకర్ గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు.స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించు కోవాలన్నారు. పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించే టప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ ఫోన్ ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు.పిల్లల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను పాటించాలని, విద్యార్థులను ఎక్కించేటప్పుడు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.

స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్సై వెంకటేష్ కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ చిక్కిన పంచాయతీరాజ్ ఏఈఈ అనిల్ కుమార్ ..!

**జగిత్యాల, జులై 30,మన సాక్షి:**



జగిత్యాల జిల్లాలో మరో అవినీతి అధికారి ఏసీబీ ట్రాప్ కు గురయ్యారు. పంచాయతీరాజ్ శాఖలో ని విజిలెన్స్ అండ్ క్వాలిటీకంట్రోల్ వింగ్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న అనిల్ కుమార్ ను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల కు చెందిన వెంకటేశం అనే కాంట్రాక్టర్ గతంలో చేసిన పలు పనులకు సంబంధించి క్వాలిటీ కంట్రోల్ క్లియరెన్స్ ఇచ్చేందుకు అనిల్ కుమార్ లంచం డిమాండ్ చేశాడు. 23 లక్షల పైచిలుకు బిల్లులకు గాను రూ.18,000 డిమాండ్ చేయగా చివరకు పదివేలకు బేరం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం 3,000 రూపాయలు ఇచ్చిన బాధితుడు ఆ తర్వాత ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో బుధవారం మరో 7 వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని డీఎస్పీ తెలిపారు

# పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా వంద రోజుల ప్రణాళిక



**గోదావరిఖని జూలై 30 మన సాక్షి :**

పర్యావరణ పరిరక్షణ , పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో పాటు 100 ఆకారంలో నిలిచి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు సప్తగిరి కాలనీలోని జ్యోతిభా పూలే బి సి బాలుర పాటశాల విద్యార్థులు. బుధవారం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది ఈ పాటశాల ను సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు వరుసలో నిలిచి వినూత్నంగా 100 ఆకారాన్ని ప్రదర్శించారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అశోక్ నగర్ , గాంధీ నగర్ లలో మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు . సెవెన్ ఎల్ ఇ పి కాలనీ రైల్వే లైన్ , ఇందిరా నగర్ రోడ్డులో పిచ్చి చెట్లు తొలగించారు. మాతంగి కాలనీలో మొక్కలు నాటారు . వివిధ చోట్ల మంచి నీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించారు. శిధిలభవనాలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. ఆస్తి పన్ను సరి చేయడానికి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ భవనాల ప్రస్తుత కొలతలు నమోదు చేశారు . ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా . ఆర్ ఐ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్ , నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

## - డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాములు

**రాజేంద్రనగర్ జూలై 30,మన సాక్షి :**




విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాములు సూచించారు. అధ్యాపకులు, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 48 మంది విద్యార్థులు ఎన్నికల్లో పాల్గొనగా 16 మంది విద్యార్థులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లకుంట పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాములు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలు, అంకిత భావం, విధేయత, సమాజానికి సేవ చేయడం అంశాలను విద్యార్థులు బాల్యం నుంచే అలవర్చుకోవాలని తెలియజేశారు. బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను కలవచ్చుకొని వాటిని సాధించుకోవాలని సూచించారు. ఈ వేడుకలో విద్యార్థులు తమ కొత్త బాధ్యతలను స్వీకరిస్తామని, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెహిదీపట్నం జోన్ ఏజీఎం కృష్ణ, ఆర్ఐ చక్రి, ప్రైమరీ కోఆర్డినేటర్ అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే దాస్, డీన్ నరేష్, ఐపిఎల్ ఇన్చార్జ్ యాదగిరి, సి బ్యాచ్ ఇంచార్జెస్ సరలజ , అసిస్టెంట్ డీన్ శ్రవణ్, టెన్త్ ఇంచార్జ్ మురళి, సీసీ ఇన్చార్జి ఆర్తి, సంగీత,పీఈటి తరుణ్, మార్కండేయ, క్యాంపస్ ఏవో మహేష్, ఏవి రావు ,బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధి పై అధికారులతో సమీక్ష



**శేరిలింగంపల్లి,జులై 30,మన సాక్షి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి, సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. బుధవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెరువుల అభివృద్ధి,సుందరీకరణ పనులపై ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని బక్షి కుంట,రేగులకుంట, పటేల్ చెరువు , గంగారాం పెద్ద సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు, కోర్ట్ పరిధిలో ఉండడంతో సుందరీకరణ పనులకు ఆటంకం ఏర్పడిందని, దీంతో పనులలో జాప్యం నెలకొందని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి చెరువుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల చుట్టూ స్థలాల యజమానులతో చర్చించి ఎటువంటి ఆటంకం లేకుండా పనులను పూర్తి స్థాయిలో చేపట్టాలని అన్నారు. యజమానులు కూడా సహకరించి చెరువుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.చెరువులలో కలుషిత నీరు కలువకుండా చర్యలు చేపట్టాలని,చెరువు కట్టల బలోపేతం, చెరువుల పైన గ్రీన్ కవర్ పెంచడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్ ,ఈఈ నారాయణ, డీఈ నళిని, ఏఈ లక్ష్మీ నారాయణ, ఏఈ శ్రీనివాస్, ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**గోదావరిఖని జూలై 30 మన సాక్షి:**




లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాల నిర్వహించారు. 320 జి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన సింహరాజు కోదండరాం మొదటిసారిగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించారు. ఈ మేరకు రామగుండం లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పోకల ఆంజనేయులు, సెక్రటరీ ముడుతనపల్లి సారయ్య, ట్రెజరర్ రాజేంద్రకుమార్ అధ్యక్షతన గోదావరిఖని జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు ఐడెంటి కార్డులు పంపిణీ చేశారు. అలాగే సరస్వతి శిశు మందిర్ లో మొక్కలు నాటారు. అనంతరం లయన్స్ భవన్లో జరిగిన కార్యక్రమంలో సుమారు 35 మందికి కృత్రిమ అవయవాలను పంపిణీ చేసి, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ బాబురావు ఘట్టమనేని జన్మదిన సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ పేదవారికి సేవలు చేయడంలో అంకితభావంతో పనిచేస్తారని, ప్రమాదంలో అంగవికులైన పేదవారికి సుదూర ప్రాంతాలకు వేల రూపాయలు ఖర్చు చేయలేని వారికి ఉచితంగా లయన్స్ క్లబ్ కృత్రిమ అవయవాలు పంపిణీ చేయడం లయన్స్ క్లబ్ సభ్యుల నిబద్ధతకు అద్దం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్టిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, రీజినల్ చైర్మన్ కజాంపురం రాజేందర్, జోన్ చైర్మన్ పి మల్లికార్జున్, సీనియర్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, తిలక్ చక్రవర్తి, గుండ వీరేశం, కె లక్ష్మారెడ్డి, మనోజ్ కుమార్ అగర్వాల్, బేణి గోపాల్ త్రివేది, గుండ రాజు, తానిపర్తి విజయలక్ష్మి, ఆకు తోట సత్యనారాయణ రంగమ్మ, ఎల్ రమణారెడ్డి, బి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కుల్కచర్ల, జులై 30, మన సాక్షి:**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బోయిని ప్రభాకర్ మంగళవారం వృత్తి రీత్యా తాపీ మేస్త్రి పని నిమిత్తం కొరకై షాద్నగర్ లో పనిచేస్తున్న సందర్భంలో కరెంట్ షాక్ తో ప్రమాదవశత్తు మరణించడం జరిగింది. ఈ విషయం 2006 -2007 బ్యాచ్ పుట్ట పహాడ్ పాఠశాలలో చదివిన స్నేహితులు ఈ విషయం తెలుసుకొని మృతుని పార్థివ దేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి అంత్యక్రియల నిమిత్తం కొరకై ?25,000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్షులు (కారోబార్) దోరేటి రాములు, దగ్గుల రాజు, దండెం రాఘవేందర్, శ్రీనివాస్, కేశవులు, రాములు, దప్పు గోపాల్, కుర్మయ్య, జగదీష్, మన్సూర్, మొగులయ్య, వెంకటేష్ మరియు బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపన.



**కొడంగల్ జూలై 30 మన సాక్షి.**

కొడంగల్ నియోజకవర్గం, దౌల్తాబాద్ మండలం పరిధిలో చల్లాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం కు శంకుస్థాపన చేసిన గ్రామ పెద్దలు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్. మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ పకిరప్ప. మాజీ సర్పంచ్ శరణయ్య. మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్ స్పెషల్ ఆఫీసర్.నాగేందర్.మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజప్ప.రాజ్ న్యూస్ జర్నలిస్టు నల్లగొండ చంద్రశేఖర్, మద్దూర్ శివకుమార్,పట్నం శివకుమార్,డీలర్ ,వెంకటప్ప ,పెద్ద రాములు,చింతకాయల నాగప్ప,కొలుముల రాజు, రవి,తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబ సభ్యులకు పరామర్శ

**కల్లూరు,జులై 30,మన సాక్షి:**



మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురైన కుటుంబ సభ్యులను బుధవారం నాడు మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు పరామర్శించారు.శాంతినగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఖమ్మంపాటి నాగేశ్వరావు ఇటీవల క్రింద జారిపడి వెన్నుముకకు ఆపరేషన్ చేపించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న కార్యకర్తను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ధైర్యం అదేవిధంగా ఏకలవ్య నగర్ కు చెందిన బాలసాని. యశ్వంత్(5) అనా రోగ్యం తో మృతి చెందడంతో బాబు చిత్రపటానికి నివాళు లర్పించి తండ్రి సాయి కు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీర బ్రహ్మేంద్ర కాలనీ లో రామడుగు రామాచారి ఇటీవల మోకాలు కు ఆపరేషన్ చేపించుకోగా ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సామాగ్రి ధ్వంసం

**కోటగిరి, జూలై 30,మన సాక్షి:**



సుంకిని జిల్లా పరిషత్ హైస్కూల్ లో సామాగ్రిని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగలు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోతంగల్ మండలం సుంకిని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం రాత్రి పాఠశాలలో రూమ్ తాళాలు పగలగొట్టి లైబ్రరీ రూమ్ లో ఉన్నటువంటి బీరువా,కంప్యూటర్లను, కీప్యాడ్ రేడియోలను, గుర్తు తెలియని దుండగలు పగలగొట్టినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ విషయంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి



**మల్కాజిగిరి,జులై 30,మన సాక్షి:**

ప్రపంచంలోనే అరుదైన అత్యంత విశిష్టమైన పచ్చ ఎమ్రాల్డ్ తో మలిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో శుభ బుధవారం 32 ఔషధీకృత ద్రవ్యాలతో మోదకములు, తేనె, మల్లె, తామర పుష్పాలతో లక్ష్మీ గణపతి మూల మంత్రం, శ్రీ మహాలక్ష్మి హోమం, వంటి పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నామని భక్తుల సహకారం ఎంతైనా అవసరం ఉన్నదని, భూదాన యజ్ఞంలో పాల్గొనాలని వారు కోరారు. మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్టు ద్వారా ప్రతిరోజు దేవాలయంలో, చిలకలగూడ చౌరస్తాలో హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ నిత్యం ఉంటుందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆరం జ్యోతి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అందోలు, జూలై 30, మనసాక్షి:**

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గుడ్ విల్ ఆఫ్ అంబాసిడర్ అవార్డు గ్రహీత, లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోరబండ మోతీర్ నగర్ లోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ ఆశ్రమంలో 50 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ కు ఫౌండేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ డాక్టర్ కే. అనంతరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, క్లబ్ అధ్యక్షులు బి. రవి శేఖర్ రెడ్డి, కార్యదర్శి జీ. సంతోష్, కోశాధికారి ఎం. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం



**కంగ్టి, జూలై 30, మన సాక్షి:**

పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం కంగ్టి మండల ఘనపూర్ గ్రామానికి చెందిన భూర్గుల పోచయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన రూ. 34,500 చెక్కును ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో లబ్ధిదారులకు అయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, సాయిలు, విజయ్, సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా భరోసా

**పెన్ పహాడ్,జూలై 30,మన సాక్షి:**




మండల పరిధిలో దోసపహాడ్ గ్రామములో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజా పోలీస్ భరోసా కార్యక్రమం చెయ్యడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ సిఐ రాజశేఖర్ ముఖ్య అతిధిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ముందు రోజులలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉండవలసిన శాంతియుత వాతావరణంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండి ఎటువంటి వివాదాలకు పోవద్దని ఆయన ప్రజలకు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు శాంతియుత వాతావరణం ఉండాలి అన్నారు, సైబర్ నేరాలపై తగు జాగ్రత్తతో ఉండాలని ప్రజలకు పలు సూచనలు చేసినారు . రోడ్డు భద్రత గురించి తల్లి దండ్రుల పిల్లల్ని గమనిస్తూ క్రమశిక్షణ గా పెంచాలి డ్రగ్స్ గురించి అవగాహనా కల్పించారు. ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపించిన సో వెంటనే 100 నెంబర్ కు డైల్ చేయాలని గ్రామములో ఊరుకు వెళ్లేవారు ఉంటే తగు జాగ్రత్తలతో భద్రపరుచుకుని వెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళి కానిస్టేబుల్ భూపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.....

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..!




**మంగపేట, జూలై 30,మన సాక్షి:**

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు. బుధవారం మంగపేట మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్, లక్ష్మి, ఇటీవల తీవ్ర జ్వరం తో హన్మకొండ లోని ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్ద కు వెళ్లి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య, చొరవ తో రేపు జరగనున్న దశదిన కర్మలకు గాను 30,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు. ఎడ్ల నరేష్, కబ్బాక లక్ష్మన్, మూగల చంటి, కిరణ్, మురళి, మనోజ్, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తులం బంగారం పథకాన్ని అమలు చేయాలి

**భీంగల్, జులై 30,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో వచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్?రెడ్డి డిమాండ్? చేశారు. వేల్పూర్?లోని తన కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి షాదీముబారక్ దరఖాస్తులపై సంతకాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగా వివాహాలు జరిగిన వారికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా అదనంగా ఇస్తామన్న తులం బంగారం పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్? చేశారు. భీంగల్ లో 136, మెండోరా 46, మోర్తాడ్ 27 ఇలా మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొత్తగా చెక్కులు మంజూరయ్యే లబ్ధిదారులకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపుతున్నామని పేర్కొన్నారు.

# జోగిపేట కల్లు గీత కార్మిక సొసైటీ పేర్లు నమోదు చేయాలి

**అందోలు, జూలై 30, మన సాక్షి:**



జోగిపేట కల్లు గీత కార్మిక సొసైటీలో గౌడ కులస్తుల పేర్లు నమోదు చేయాలని బుధవారం జోగుపేట గౌడ కులస్తులు జోగిపేట సొసైటీ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగిపేట గౌడ కులస్తులయమైన తమకు సొసైటీలో ఇప్పటివరకు సభ్యత్వము, పేర్లు నమోదు చేయలేదని వారు తెలిపారు. తక్షణమే అర్హులైన గౌడ కులస్తులకు గీత కార్మిక సొసైటీలో సభ్యత్వం పేర్లు నమోదు చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు కట్ట ఆంజనేయులు గౌడ్, బాబా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్, ప్రవీణ్ గౌడ్, నాగరాజుగౌడ్, సుదర్శన్ గౌడ్, అనిల్ గౌడ్, రమేష్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రసాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కోటకొండ పిహెచ్ సీని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ..!

**నారాయణపేట టౌన్, జూలై 30, మన సాక్షి :**



నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ చాలా తక్కువ ఉండటం గమనించిన కలెక్టర్ అక్కడి డాక్టర్ ను వివరణ కోరారు. అలాగే ఎన్ సీ డీ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ డీ డీ ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు. దాదాపు 6 వేలకు పైగా జనాభా కలిగిన ప్రాంతంలో గత మార్చి, ఏప్రిల్ నెలలో ఒక్క డెలివరీ కాలేదని రిజిస్టర్ ను చూసి తెలుసుకున్నారు. ఈ డీ డీ అప్ డేట్ లేకపోవడం, జూలై నెలలో కేవలం రెండు డెలివరీలు మాత్రమే జరిగాయని తెలిసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం చేసుకునేలా మహిళలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. పీ హెచ్ సీ పరిధిలోని 10 సబ్ సెంటర్ల కు గాను 16 మంది డాక్టర్లు ఉన్నా ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎందుకు విజిట్ చేయడం లేదని డాక్టర్ ను ఆమె ప్రశ్నించారు. ఏ ఎన్ సీ, టీబీ, ఎన్ సీ డీ కార్యక్రమాల తీరు సక్రమంగా లేదన్నారు. పీ హెచ్ సీ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయని ఆరా తీసిన కలెక్టర్ ప్రతీ గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. టాబ్లెట్లు నిల్వ ఉన్నా ఎందుకు ఇవ్వడం లేదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో ఆస్పత్రి రిజిస్టర్లు అందుబాటులో లేకపోవడం పై వైద్య సిబ్బందిని నిలదీశారు. సూపర్ వైజర్ కు ఫోన్ చేసి బీరువాలో ఉన్న రిజిస్టర్లను తీసుకోవడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతీది సూపర్ వైజర్ పై ఆధార పడితే ఎలాగని ప్రశ్నించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. గవద బిళ్ళల రుగ్మత తో బాధ పడుతున్న ఓ చిన్న పిల్లాడిని చూసిన కలెక్టర్ వెంటనే ఆ పిల్లాడికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ ను ఆదేశించారు. వ్యాక్సిన్ల ను కిట్లల్లో పెట్టడం చూసిన కలెక్టర్ ఐ ఎల్ ఎఫ్ మిషన్ లేదా అని డాక్టర్ ను ప్రశ్నించగా షాట్ సర్క్యూట్ వల్ల మిషన్ చెడిపోయిందని వైద్య సిబ్బంది సమాధానం ఇవ్వడంతో మరీ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కోటకొండ గ్రామంలోని బ్రాహ్మణ వాడలో శీలం రాజేశ్వరి అనే లబ్ధిదారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని..?ప్రస్తుతం ఎన్ని పునాది, లెంటల్, స్లాబ్ స్థాయిలో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే గ్రామానికి మొత్తం 31 ఇండ్లు మొదటి విడతలో మంజూరు కాగా, 28 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, వివిధ కారణాలతో
మిగతా ఇండ్లు
ప్రారంభించలేదని
అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు బేస్ మెంట్ లెవల్ ను పూర్తి చేసుకుంటేనే డబ్బులు ఖాతాలో జమ అవుతాయని ఆమె తెలిపారు.

# ఫైనాన్షియల్ సర్వీసెస్ పై అవగాహనా సదస్సు




**మిర్యాలగూడ,జూలై 30, మన సాక్షి:**

కె.ఎన్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడ, వాణిజ్య శాఖ నిర్వహించిన బి.ఎఫ్.ఎస్.ఐ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పెట్టుబడి అవగాహన కార్యక్రమంలో భాగంగా హెచ్ డి ఎఫ్ సి మ్యూచువల్ ఫండ్, ఖమ్మం బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్ శ్రీ ఎం. హేమంత్నాగ్, సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్), మ్యూచువల్ ఫండ్స్ మరియు షేర్స్ ఇన్వెస్ట్ మెంట్ వంటి పెట్టుబడి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫైనాన్షియల్ సర్వీసెస్ పై అవగాహన కలిగి ఉండాలని ఫైనాన్షియల్ ఇన్ స్ట్రుమెంట్స్ లో ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ లో ఫైనాన్షియల్ క్రమశిక్షణతో ఇన్వెస్ట్ చేయాలి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్య శాఖ విభాగాధిపతి ఎం. శివకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ

**భీంగల్, జులై 30,మన సాక్షి:**

భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంజూరు కావడంతో ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు,ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పలువురికి మాజీ మంత్రి పరామర్శ



**భీంగల్, జులై 30, మన సాక్షి:**

భీంగల్ మండలం బెజ్జోరా గ్రామనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోగూర్ సుమన్ సతీమణి (బెజ్జోర తాజా మాజి సర్పంచ్) ఇటీవల కాలం చేయడంతో వారిని అలాగే బెజ్జోర బిఆర్ఎస్ యువ నాయకులు కార్తిక్ తండ్రి వ్యవసాయ పనులు చేస్తూ పొలంలోనే హార్ట్ స్ట్రోక్ తో కాలం చేయడంతో వారిని,ముచ్కూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కర్రోళ్ల రాకేష్ అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో కాలం చేయడంతో ఈ రోజు వారీ కుటుంబ సభ్యులను పరామర్శించారు..

# పేకాట కేసులో పలువురికి జైలు శిక్ష

**కోటగిరి, జూలై 30 మన సాక్షి**

: పేకాట ఆడిన కేసులో పలువురికి జైలు శిక్ష విధించ్చినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 8వ తేదీన పోతంగల్ మండలం జల్లపల్లి గ్రామంలో పేకాడుతున్న 9 మందిపై కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరు పరచగా బోధన్ కోర్టు న్యాయమూర్తి శేషతల్ప సాయి ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష రూ,4 వేలు జరిమాన ఏడుగురికి ఒకరోజు జైలు శిక్ష 3వేలు రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు.

# కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం

**మంగపేట, జూలై 30,మన సాక్షి:**



ములుగు జిల్లా,మంగపేట మండలం, కమలాపురం గ్రామంలోని, ఒడిస్సా కాలనీలో నివాసముంటున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోయి నారాయణ, కాన్సర్ కారణంగా కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్నీ గత రెండు రోజుల క్రితం కమలాపురం పర్యటనకు విచ్చేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కి, తెలియజేసిన వెంటనే ఒడిస్సా కాలనీలోని వారి ఇంటి వద్దకు వచ్చి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయి అతని వైద్యానికి ఆర్థిక సహాయంగా. 5 వేల రూపాయలు బోయి నారాయణ కుటుంబానికి. అందజేశారు. కమలాపురం గ్రామ కమిటీకి ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా బిఆర్టియు అధ్యక్షులు ఎస్కె ఖుర్బాన్ ఆలీ, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, యాదన్న రాజయ్య, పబ్బోజు సత్యనారాయణ చారి, నడిగట్టు సాంబయ్య, మండల రవీందర్, ఎలవర్తి శ్రీనివాస్, యూత్ నాయకులు తుక్కాని ఉమేష్, శ్రీహరి, మహిళా కమిటీ నాయకురాళ్ళు తుక్కాని భాగ్యమ్మ, మెట్టు స్వరూప, పార్టీ నాయకులు చాపల సతీష్, గంగుల శ్రీనివాస్, ఫిరోజ్, ఎస్టీ సెల్ నాయకులు బొంది గోపాల్ తదితరులు వారి ఇంటి వద్దకు వెళ్లి వారిచేతుల మీదుగా బోయి నారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలన

**మందమర్రి రూరల్,జులై 30,మన సాక్షి:**



మందమర్రి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను మండల ప్రజా పరిషత్ అధికారి రాజేశ్వర్ బుధవారం రోజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ పాఠశాలలో పిల్లలతోపాటు మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు అదేవిధంగా ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా నిరుపయోగంగా పడవేసిన వస్తువుల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని ఇంటిచుట్టు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం కోసం అన్ని ఏర్పాట్లు చేయండి

**- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**అందోలు, జూలై 30,మన సాక్షి:**

అందోల్ నియోజక వర్గంలో ఆగష్టు 1, 2వ తేదీలలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారి పర్యటన ను విజయవంతం చేయటం కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ అన్నారు. బుధవారం క్షేత్ర స్థాయిలో ముందస్తూ ఏర్పాట్లను కార్యకర్తలతో కలసి పరిశీలించారు. ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనలో భాగంగా చేపట్టనున్న పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ్ పరిశీలించారు. అందోల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను పరిశీలించారు. మీనాక్షి నటరాజన్ పర్యటనలో ఆగష్టు 2న అందోల్ పట్టణం లో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు , కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని .. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ముఖ్య నాయకులను కోరారు .ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యాక్షులు సంగమేశ్వర్ , ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు, శంకర్ , యువ నాయకులు పృధ్వి రెడ్డి , వినయ్ గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# రోడ్డు పై అఖిల పక్షం ధర్నా

**గరిడేపల్లి,జూలై 30,మన సాక్షి:**



కీతవారిగూడెం ఊరు శివారులో ఉన్న శ్రీనివాస స్టోన్ క్రషర్ మిల్లు నుండి రాత్రి సమయంలో క్రషర్ మిల్లు నుంచి వచ్చే అతి భారీ శబ్దాలతో దాని నుండి వెలువడే విషవాయువులతో ఊపిరాడకుండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.గత రెండు సంవత్సరముల నుండి గ్రసర మిల్లు కెపాసిటీ పెంచి దానికి కావలసిన రాయిని సేకరించుట కొరకు ఎక్కువ మోతాదులలో పేలుడు పదార్థాలు తెచ్చి బ్లాస్టింగ్ స్థాయిలను పెంచడం వలన చుట్టూ ఉన్న వ్యవసాయ భూములు భూసారములు కోల్పోయి వ్యవసాయ బోర్లు పూడిపోయి రైతులు తీవ్రమైన నష్టాన్ని చవిచూస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారు.

పై విషయమై ఎన్నిసార్లు యాజమాన్యులకు విన్నవించుకున్న ఏమాత్రం లెక్కపెట్టకుండా తేదీ 26వ తేదీన సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు అతిపెద్ద భారీ శబ్దంతో కూడిన బ్లాస్టు చేయడం జరుగుట వలన ప్రజలు భయభ్రాంతులకు గురి కావడం కాకుండా పేలిన పది నిమిషములకు ఊరు చుట్టూ ఒక రకమైన దుర్వాసనతో విషవాయువులు కమ్ముటం వలన ప్రజలు ఊపిరి పీల్చుకోవడము ఇబ్బందికరంగా మారినది కావున ఈ విషయమై గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తుమ్మల సైదయ్య, సుందరీ వీర రాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు, కీతా రామారావు, ఎన్ చిట్టిబాబు,

బొల్లెపల్లి శ్రీనివాస్,

బొమ్మకంటి వెంకయ్య, ఎల్లావుల నారాయణ. ఆవుల సైదులు, ఇండ్ల వెంకటేష్ పాలెల్లి జంగయ్య పెండెం ధన మూర్తి జుట్టుకొండ శ్రీను, జుట్టుకొండ చిన్నబ్బయి, కీత నాగరాజు తెలపాటి నరేష్, పెండెం దనమూర్తి, ముతనేని సంజయ్ బాబు సుంకరి మోహన్ రావు, అమర్ గాని బక్కయ్య, బండారు బిక్షం, చిన్నగాని వెంకటేష్, నర్సింగ్ బుర్రయ్య, పాలుల్లి పెద్ద ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

**మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, జూలై 30, మన సాక్షి :**



రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో రెండవ వారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, పలు శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలి పాల్గొన్నారు.వివిధ సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చేరుకొని ఫిర్యాదులు అందజేశారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతుల వద్దకు నేరుగా ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు ఆలకించి ఫిర్యాదును స్వీకరించారు. ఫిర్యాదుదారులకు 15 రోజుల్లో సమస్యను పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గత ప్రభుత్వాల కంటే ముందుగానే సాగునీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. ఎరువుల కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్ ధరలు వెళ్లకుండా దుకాణదారులు రైతులను ఇబ్బందుల గురి చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. తమ సమస్య ఏదైనప్పటికీ ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయని, సమస్య చెప్తే దరఖాస్తులు వారే నింపి 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల్లో కూడా

జవాబుదారితనం

పెరిగి సామాన్యులకు మేలు జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని. ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

# 1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నల్లగొండ, జులై 30,మన సాక్షి:**



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 కు జిల్లా కేంద్రంలోని రత్న ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆ సంఘం ప్రాంతీయ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా టి. జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నిమ్మ చెట్ల వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా టి శ్రీనివాసులు, అడిషనల్ సెక్రటరీగా ఎల్ సీతారాములను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతన కమిటీని 1104 యూనియన్ సభ్యులు నాయకులు శుభాకాంక్షలు తెలిపి అభినందించి సత్కరించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ ట్రాన్స్కో, జెన్కో ,డిస్కం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది 1104 యూనియన్ మాత్రమే అని ఇది అనేకసార్లు రుజువైందన్నారు .ఆర్టిజన్ కార్మికుల కన్ఫర్మేషన్ కోసం 1104 యూనియన్ యాజమాన్యానికి ప్రభుత్వానికి అనేక వినతి పత్రాలు సమర్పించిందని సిఎండి విదేశాలకు వెళ్ళినందున చర్చలు వాయిదా పడ్డాయని సీఎండీ రాగానే చర్చిస్తామని యాజమాన్యం కన్ఫర్మేషన్కు ఒప్పుకోకుంటే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. 1104 యూనియన్ ఏర్పడి 76 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయ్యి 76వ సంవత్సరంలోకి అడుగుతున్నానని ఈ యూనియన్ కు కార్మికుల ఐక్యత చిత్తశుద్ధి వల్లనే యూనియన్ పటిష్టంగా ఉందన్నారు. కార్మికుల సంక్షేమానికి అభివృద్ధికి పనిచేస్తుందన్నారు. నాలుగోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన నిమ్మ చెట్ల వెంకటయ్య మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల కు అనేక సమస్యలు ఉన్నాయని, పని ఒత్తిడి పెరిగిందని మ్యాన్ పవర్ లేదని ,రిక్రూట్మెంట్

అసలు జరపడం లేదని అన్నారు ,విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1104 ఆధ్వర్యంలో ప్రభుత్వంతో యాజమాన్యంతో చర్చల ద్వారా పరిష్కరించుకుంటామన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక అధ్యక్షుడు కే రాజేందర్, సలహాదారుడు జనార్దన్ రెడ్డి ,నల్గొండ ఎస్సి వెంకటేశ్వర్లు , ఎస్సీలు ,డి ఇ లు, లైన్మెన్లు, ఆర్టిజన్ కార్మికులు, ట్రాన్స్కో జెన్కో డిస్కం రీజనల్ డివిజనల్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్‌ను తనిఖీ

**గరిడేపల్లి,జూలై 30,మన సాక్షి:**



గరిడేపల్లి సబ్ సెంటర్ ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారిని డాక్టర్ పర్వీన్ తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా అన్ని జాతీయ కార్యక్రమాల రికార్డులను , రిపోర్టులను పరిశీలించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ లో గృహ సందర్శనాలు చేసి ఎన్.సి.డి కార్యక్రమంలో భాగంగా అసంక్రమిత వ్యాధులైన బిపి ,షుగర్ మందులు వాడుతున్న వారిని కలిసి వారికి అందుతున్న సేవలను గురించి అడిగారు. టీ.బి మందులు వాడుతున్న వారిని కూడా కలిసి వారికి మందులు అందే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. నరేష్ , డిపి.ఓ ఉమా ,ఎన్సీడీ కోఆర్డినేటర్ సాంబశివరావు , హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ ,ఏఎన్ఎం కవిత, బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల జీతాలు రాక ఎదురుచూపులు

**గరిడేపల్లి,జూలై 30,మన సాక్షి:**



గరిడేపల్లి ఎమ్మెస్ భవన్లో జిపి కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ దొక్కాడని జిపి కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని యాకూబ్ అన్నారు.జూలై 8వ జిపి కార్మికుల వేతనాలు సిఐటి పోరాట ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా నిధులు విడుదల కాగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికీ 14 గ్రామ పంచాయతీ కార్మికులకు వారి అకౌంట్లో జీతాలు పడకపోవడం వలన కార్మికులు ఇబ్బందు లు పడుతున్నారని యాకూబ్ అన్నారు ఈ ప్రభుత్వం 52 జీవోను రద్దుచేసి కనీస వేతనం 18000 ఇస్తానని హామీ ఇచ్చి అధికారులకు వచ్చి 17 నెలలు అవుతున్న అమలు చేయకపోక కార్మికులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తెచ్చి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు వారి అకౌంట్లు మార్చి రెండు రోజుల్లో వారి వేతనాలు వచ్చేటట్టుగా తగు చర్యలు తీసుకోవాలని నాకు కోరారు. ఈ కార్యక్రమంలో చారి, నర్సయ్య, కొండ సైదులు ,మేరమ్మ, చుక్కమ్మ ,నాగరాజు ,దామోదర్ ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# జల్మాలకుంటతండలో పశు ఆరోగ్య శిబిరం

**పెన్ పహాడ్,జూలై 30,మన సాక్షి:**



మండల పరిధిలో జల్మాల్ కుంట తండాలో పశు ఆరోగ్య శిబిరం సూర్యాపేట జిల్లా పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది,మండలం లోని జల్మల్ కుంట తండలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరం లో గర్భ కోశ వ్యాధి చికిత్స, 25 గేదెలకు చూడి పరీక్షలు మరియు సాధారణ వైద్య చికిత్సలు చేయడం జరిగింది.5 గేదెలకు తెల్ల పశు వులకి చికిత్స అందించడం జరిగింది.ఈ శిబిరంలో మండల పశు వైద్యాధికారి డా. అనంతుల వెంకన్న,అనంతారం పశువైద్యాధికారి డా. ఎర్రం శెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశువైద్యాదీకారులు డా.జయసుధ, డా. శ్రీకాంత్, సిబ్బంది గోపాల మిత్రలు మాతంగి సైదులు, నగేష్, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కేతేపల్లి,జులై 30,మన సాక్షి:**



కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం, దయాబెటిక్ శిబిరం నిర్వహించారు. శిబిరంలో సూర్యాపేట కంటి ఆసుపత్రి విజన్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో 90 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. 59 మందికి దయాబెటిక్, బిపి పరీక్షలు చేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన 8 మందిని గుర్తించి కంటి ఆపరేషన్ చేసేందుకు సూర్యాపేట కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, క్లబ్ కార్యదర్శి సూర్య చంద్రరావు, ఉప్పల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బకాయిలు ఉంటే కేటాయింపులు ఇవ్వొద్దు

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట,జులై 30,మన సాక్షి:**




సీఎంఆర్ ధాన్యం పెండింగ్ ఉన్న మిల్లులకు వచ్చే సీజన్ లో ఎట్టి పరిస్థితుల్లో కేటాయించేది లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి 2023 – 24 పెండింగ్ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బకాయిలు పెండింగులో ఉన్న మిల్లర్లు గడువులోగా సీఎమ్మార్ ధాన్యాన్ని అందించాలని ఆదేశించారు.. సీఎమ్మార్ పెండింగ్ ఉన్న మిల్లర్లకు వచ్చే సీజన్ లో సీఎమ్మార్ కేటాయించేది లేదన్నరు.. బకాయి ఉన్న మిల్లర్లు 100శాతం బ్యాంక్ గ్యారెంటీ ఇస్తేనే ఆ మిల్లులకు సీఎమ్మార్ ధాన్యాన్ని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు సీఎమ్మార్ ధాన్యాన్ని వేగంగా అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు..ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, ఏసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎ యం బెనర్జీ, డీటీలు ఆర్ ఐ లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**నడిగూడెం,జులై 30,మన సాక్షి:**



విద్యార్థులు మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎంపీడీవో మల్సూర్ నాయక్ అన్నారు. బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు వృక్షో రక్షతి రక్షితః వృక్షాలను మనం కాపాడితే అవి మనను రక్షిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలన్నారు. ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ మాట్లాడుతూ రోజు కళాశాలకు వచ్చిన విద్యార్థి ఒక మొక్కకు నీరు పోసి కాపాడాలన్నారు.స్థానిక ఎస్సై బి. అజయ్ కుమార్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు డాక్టర్ జాన్ పాషా కే శ్రీధర్ అధ్యాపకులు మహేష్ కృష్ణ శ్రీనివాస్ వీరన్న మాధార్ రజిత తేజశ్రీ వెంకటేశ్వర రావు నాగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కళాశాల ఆవరణ లో మొక్కలు నాటారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**తుర్కపల్లి,జూలై 30,మన సాక్షి:**



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో పార్వతీ బిక్షపతి, ములకలపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ దుంబాల రామచంద్రయ్య తల్లి దుంబాల ఎల్లమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను బుధవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సాగర్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ చెక్కల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరగదీడ్ల శ్రీశైలం నాయకులు భూక్య రవీందర్ నాయక్, మాజీ సర్పంచులు హరి నాయక్, ఇమ్మడి మల్లప్ప, మేకల బాలకృష్ణ ,భాస్కర్ నాయక్, లచ్చిరాం, లక్ష్మీనరసింహా రెడ్డి, అంజిరెడ్డి, వంగరి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**సంస్థాన్ నారాయణపురం, జులై 30,మన సాక్షి:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పుట్టపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుక్క జలంధర్ గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడం పట్ల సంస్థాన్ నారాయణపురం మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ:5 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయ అందజేశారు.అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి అండగా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండమీది రాజు, కొలను నరేష్,మేకల గణేష్, గ్రామ ప్రజలు ఏర్పుల మహేష్, నర్సి%శీ%హ్మ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించాలి

**రామసముద్రం,జులై 29,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామస ముద్రం మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయతీలో బుధవారం ఎంపీడీవో గఫూర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తడి చెత్త పొడి చెత్తను సేకరించారు .అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్ కు తగు సూచనలుఇచ్చారు. అనంతరం చెంబకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడున్న పరిస్థితులను పరిశీలించి, వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గఫూర్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్, మెడికల్ ఆఫీసర్ జాహ్నవి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా కృష్ణంరాజు..!

**కొడంగల్,జూలై 30,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం కొడంగల్ పడడానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధినేత కృష్ణంరాజు ను జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ హెూదాలో చురుకుగా పాల్గొంటున్నారు.యూత్ కాంగ్రెస్ ఇచ్చిన కార్యక్రమలను అమలు విషయంలో ముందు వరుసలో ఉన్నందున ఆయన ను యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి పదవి వరించింది.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు"

- ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్ జూలై 30, మనసాక్షి :**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో బీసీ సెల్ ఏర్పాటు చేయవలసిందిగా పిజెటీఏయూ ఉద్యోగులు, విద్యార్థుల ప్రతినిధులు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు కొన్ని రోజుల క్రితం వినతి పత్రం ఇచ్చారు. ఈరోజు సమావేశమైన పిజెటీఏయూ పాలకమండలి ఈ అంశాన్ని అన్ని కోణాల నుంచి చర్చించింది. విశ్వవిద్యాలయాల్లో బీసీ సెల్ ఏర్పాటు గురించి 2018 లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇచ్చిన మార్గదర్శకాల గురించి అలాగే 2008 లో అశోక్ కుమార్ ఠాకూర్, యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల్ని పాలకమండలి చర్చించింది. అదేవిధంగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, ఇతర విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే గత కొన్ని ఏళ్ల క్రితం బీసీ సెల్ లని ఏర్పాటుచేసిన విషయాన్ని బీసీ ఉద్యోగులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ దృష్టికి తీసుకొచ్చిన అంశాన్ని పాలకమండలి విపులంగా పరిశీలించింది. వాటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట పిజెటీఏయూ లో బీసీ సెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎస్సి, ఎస్ టీ సెల్ ల మాదిరిగానే బీసీ సెల్ ఏర్పాటు చేయాలని పాలకమండలి నిర్ణయించింది. పిజెటీఏయూ బోధన సిబ్బందిలో సుమారు 40 శాతం బీసీ సామాజిక వర్గాలకి చెందినవారు ఉన్నారని అదేవిధంగా బోధనేతర సిబ్బందిలో సుమారు 50 శాతం సిబ్బంది బీసీ సామాజిక వర్గాలకి చెందిన వారు ఉన్నారని ఉపకులపతి అల్దాస్ జానయ్య పాలకమండలికి వివరించారు. అలాగే పిజెటీఏయూ విద్యార్థుల్లోనూ సుమారు సగానికి పైగా విద్యార్థులు బీసీ సామాజిక వర్గాలవారే ఉన్నారని జానయ్య పాలకమండలి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో పిజెటీఏయూ లో బీసీ సెల్ ఏర్పాటు చేయడం సబబేనని పాలక మండలి అభిప్రాయపడింది. బీసీ సమాజానికి చెందిన ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి తీసుకోవలసిన చర్యల గురించి ఈ సెల్ సూచిస్తుందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు.

# విజవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం.



**నారాయణపేట టౌన్, జూలై 30 మనసాక్షి :-**

లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట్, యశోద కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో యశోద కేర్ హాస్పిటల్ లో డాక్టర్ రాజ్ కుమార్ మరియు ప్రీతి రెడ్డి పర్య వేక్షణలో బుధవారం శస్త చికిత్స మరియు స్త్రీ వైద్యం పై నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. ఈ ఆరోగ్య శిబిరం లో 200మంది పాల్గొన్నారు. వారికి ఉచిత రక్తపరీక్ష లతో పాటు మందులుఅందించారు. అంతకు ముందు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంబించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం లో పాల్గొన్నావారికి అల్ప ఆహార పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, కార్యదర్శి సాయినాథ్, కోశాధికారి రాధ సదా నంద్ చారి, శ్రీనివాస్ లాహోటి, కృష్ణమూర్తి, డాక్టర్. సాయిబాబా, సురేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నడిగూడెం,జులై 30,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,విహెచ్పిఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నడిగూడెం మండలంలోని వల్లాపురం,సిరిపురం గ్రామాలలో వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,వికలాంగులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ:4000 వికలాంగులకు రూ:6000 పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి రూ:15000 పెన్షన్ పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహా గర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1 న హుజూర్ నగర్ లో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల జిల్లా మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు నూకపంగు గురవయ్య, నాయకులు కొత్తపెల్లి శ్రీను, ఒంటరి మహిళ కమిటీ అధ్యక్షులు రమాదేవి, ఉపాధ్యక్షులు, మొక్క మంగమ్మ , ప్రధాన కార్యదర్శి సురగాని యల్లమ్మ, కార్యదర్శి, కొమ్ము యల్లమ్మ , ప్రచార కార్యదర్శి, షేక్ జాన్ బి, వితంతువు ల కమిటీ అధ్యక్షులు,సంద్ర లక్ష్మి, ఉపాధ్యక్షులు, ఆత్కూరి అచ్చమ్మ , ప్రధాన కార్యదర్శి యంద్రపు వెంకట నరసమ్మ ,కార్యదర్శి, కొత్తపల్లి వెంకటరమణ,ప్రచార కార్యదర్శి, కాంపాటి లక్ష్మి ,వృద్ధుల కమిటీ అధ్యక్షులు, మొక్క మంగయ్య ఉపాధ్యక్షులు,రాయపూడి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి, కాంపాటి పార్టీ బక్కయ్య , కార్యదర్శి , ఒట్టికూటి రామస్వామి ,ప్రచార కార్యదర్శి ,కొత్తపల్లి వెంకన్న,వికలాంగుల కమిటీ అధ్యక్షులు, అంబాల సైదమ్మ, ఉపాధ్యక్షులు, షేక్ అబ్దుల్ నబీ ప్రధాన కార్యదర్శి , కొత్తపల్లి వీరమ్మ కార్యదర్శి,అంబాల సైదమ్మ లు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

## -11 కోట్లు రూపాయలు స్వాధీనం

**రాజేంద్రనగర్ జూలై 30,మనసాక్షి :**



ఏపీ లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. భారీగా నగదు ను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కుంభకోణంలో **A** 40 గా ఉన్న వరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున శంషాబాద్ లో సిట్ అధికారులు దాడుల జరిపారు. ఈ కేసులో A 1 గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు వరుణ్, చాణక్య 12 పెట్టెలో 11 కోట్లు దాచినట్టు అంగీకారం 2024 జూన్ లో ఈ మొత్తం దాచినట్టు అధికారులు పేర్కొన్నారు. శంషాబాద్ మండలం లోని కాచారం గ్రామంలో ఉన్న ఫార్మ్ హౌస్ లో సిట్ అధికారులు దాడుల చేసి ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్ హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్ రెడ్డి, పేరు మీద ఉన్నట్టు సమాచారం.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు



**కుల్కచర్ల, జులై 30, మన సాక్షి:**

తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సంకల్పం చేత పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ 13వ వార్డులో బైరం సోనీ లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి డిసిసి ఉపాధ్యక్షులు బోలుసాని భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు మరియు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణా రెడ్డిలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ సిహెచ్ ఆనందం, డైరెక్టర్ టి రామచంద్రయ్య, సొసైటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, భరత్ కుమార్ రెడ్డి, కుల్కచర్ల మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్, బైరం కృష్ణయ్య, పోతగల బాలకృష్ణ, లొడ్డ గోపాల్, కళ్యాణ్, మురళి మరియు దోషి బీమమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**శంకర్‌పల్లి: జులై 30: (మన సాక్షి):**

శంకర్‌పల్లి మున్సిపాల్టీకి నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ డోజర్ స్వీపింగ్ మిషన్ ను బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్స్, గ్లౌస్ అప్రాన్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, ప్రతి రోజు ఎన్నో జీవితాల్లో ఆరోగ్య దీపాలను వెలిగిస్తున్నారన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్త ఉంచాలని, అలాగే ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలన్నారు.

**వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి:**

పట్టణ సమీపంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద గల పార్కులో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటి, నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్, బొల్లారం ప్రశాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటాలి.

## మొక్కలు నాటిన భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు.



**నారాయణపేట టౌన్, జూలై 30 మనసాక్షి :-**

పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట పట్టణ కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న కాశీనాథేశ్వర కాలనీలో మంగళవారం కాలనీవాసులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే తప్పనిసరిగా అందరూ మొక్కలను నాటాలని పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ ద్వారా మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. అదేవిధంగా ఫౌండేషన్ సభ్యులు, కాలనీవాసులతో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పమ్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నర్సింహ, శ్రీనివాస్, ఎం.సంతోష్, వెంకటరావు, నాగురావు, రాజప్ప గౌడ్, బస్వరాజ్, విశాక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన సనత్ నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు



**కూకట్ పల్లి,జూలై 30, మన సాక్షి:**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని రాందేవ్ రావ్ హాస్పిటల్ ప్రాంగణంలో సనత్ నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు మరియు హాస్పిటల్ యాజమాన్యం కలిసి 50 కదంబ మొక్కల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ కదంబ మొక్కలు అనేవి అన్ని మొక్కలు కంటే ఎక్కువ ఆక్సిజన్ ఇస్తుందని, చల్లని నీడను ప్రసాదిస్తుందని మరెన్నో ఔషధ గుణాలు ఉన్న మొక్కలని లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నాగమల్లేశ్వరావు, లయన్ జీవీ రమణారెడ్డి, లయన్ ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, లయన్ శ్రీనివాస్ రెడ్డి, హాస్పిటల్ చైర్మన్ కమలకర్ రావు, హాస్పిటల్ సీఈఓ యోబు, లయన్ శ్రీమతి సుజాత, లయన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# గోమారం ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ గౌడ్ సస్పెండ్..!

**శివంపేట జూలై 30, మన సాక్షి:**

శివంపేట మండలంలోని గోమారం గ్రామానికి చెందిన జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ గౌడ్ ను సస్పెండ్ చేసినట్లు శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు చేసినందుకు

విచారణ చేయడంతో విచారణలో అవకతవకలకు పాల్పడినందుకు మెదక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సస్పెండ్ చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజా వేదిక సదస్సులో గ్రామస్తులు ఫిర్యాదు మేరకు విచారణ చేయడం జరిగిందని తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**చిన్న గూడూర్ జులై 30 మన సాక్షి:**

చిన్న గూడూరు మండలంలోని రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ బుధవారం మండలంలోని గుండం రాజు పల్లి, పగిడిపల్లి గ్రామాలలో ఎమ్మార్వో సంపత్, ఎంపీడీవో కిన్నెర యాకయ్య నూతన రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ హాజరైన ఈ సమావేశాన్ని ఉద్దేశించి కమలాకర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వారికి ప్రతినెల ప్రతి ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మేరకు చిన్న గూడూరు మండలం లో 780 కార్డులు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ ప్రత్యేక చొరవతో ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూల మురళీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు, పట్ల రవి కిరణ్, వాసం సుధాకర్,గ్రామ అధ్యక్షులు ముల రంజిత్ రెడ్డి,కొండ యాకన్న,మండల ఎస్టిసెల్ అధ్యక్షులు భూక్య వెంకన్న, నాయకులు కందుకూరి శ్రీధర్,యూత్ మండల అధ్యక్షులు దాసరి రాజు,యూత్ ఉపాధ్యక్షుడు గందసిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ గంగన్న,మండల మహిళా నాయకురాలు మహంకాళి సైదమ్మ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముల రాంరెడ్డి, కుర్ర నాగేష్,జక్కుల యాకన్న, నాయకులు పట్ల కుమార్,చిల్ల యాలాద్రి,బర్తపురం యాకన్న, మాజీ సర్పంచ్ రాములు, వెంకటియ్య,దండి మల్లేష్, లెలిన్,యూత్ ఉపాధ్యక్షుడు జక్కుల మురళి,నాయకులు రెడ్డి,పార్టీ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్

**కల్లూరు, జులై 30 (మన సాక్షి )**



ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం యం.ఈ.సి, సి.ఈ. సి గ్రూపుల లో మిగులు సీట్ లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కనక దుర్గ తెలిపారు. జులై 31న తేదీన స్పాట్ అడ్మిషన్ లు హాజారు అయ్యే విద్యార్థులు10వ తరగతి పాస్ మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కమ్ సర్టిఫికెట్,డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకోని కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఉదయం 9 గంటలకు వరకు హాజరు కావాలని తెలిపారు. నియోజకవర్గం లో వివిధ గ్రామాలకు చెందిన పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఈ సదవకాశం వినియోగించుకోగలరని కోరారు.

# కస్తూర్బా పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

**తుర్కపల్లి,జూలై 30, మన సాక్షి:**




తుర్కపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఎస్ ఓ అనిత ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొత్తం 35 ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందుబాటులో ఉన్న సీట్లు ఇలా ఉన్నాయి .6వ తరగతి -15 సీట్లు, 7వ తరగతి- 6 సీట్లు,9వ తరగతి - 3 సీట్లు ,10వ తరగతి - 11 సీట్లు అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు ఆత్మీయులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే పాఠశాల అధికారులను సంప్రదించి చేరిక ప్రక్రియ పూర్తి చేయవలసిందిగా పాఠశాల యాజమాన్యం తెలిపారు..

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.